మార్చి 8 నాటికి మహిళా విధానం

- తెలంగాణలో మహిళా సాధికారతకు నూతన దిశ
- ప్రజాభవన్‌లో చారిత్రక ఉమెన్ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్
- మంత్రి సీతక్క సారథ్యంలో మేధావుల సమాలోచన

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 నాటికి మహిళల కోసం కొత్త విధానానికి రూపకల్పన చేయనున్నట్లు మహిళా సంక్షేమశాఖ మంత్రి సీతక్క తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమెన్ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌ను ఆమె ప్రారంభించారు. కాన్ఫరెన్స్‌లో మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద, బాలల హక్కుల కమిషన్ చైర్ పర్సన్ సీతా దయాకర్ రెడ్డి, ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, ఉమెన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి, ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యార్, హైదరాబాద్ కలెక్టర్ హరి చందన, సీనియర్ ఐఏఎస్ అధికారులు సీతాలక్ష్మి, అనిత రామచంద్రన్, జి సృజన, శ్రుతి ఓజా, పౌరసరఫరాలశాఖ కమిషనర్ ప్రియాంకా ఆల, అదనపు డీజీ అభిలష్ బిస్త్‌తో పాటు పలువురు మహిళా ఐపీఎస్‌లు, బాలల హక్కుల కమిషన్ సభ్యులు, నిపుణులు, మేధావులు, సామాజికవేత్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మహిళల అభివృద్ధి, ఆత్మవిశ్వాసం, హక్కుల బలోపేతం కోసం ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మహిళలు ఎదుర్కొంటున్న వివక్షను పూర్తిగా తొలగించేందుకు నిపుణులు, మేధావులు, అధికారులు ఇచ్చే సూచనలు అత్యంత ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మహిళా సంక్షేమం, భద్రత కోసం చట్టాలు ఉన్నప్పటికీ, సమాజపు పోకడల కారణంగా అవి ప్రాక్టికల్‌గా అమలుకావడంలో సమస్యలు వస్తున్నాయని చెప్పారు. పని ప్రాంతాల్లో మహిళలు ఎదుర్కొనే సమస్యలను చెప్పుకునే అవకాశాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చర్చ రాజకీయ కార్యక్రమం కాదనీ, మహిళల భవిష్యత్తును నిర్ణయించే చారిత్రక ఘట్టం అని మంత్రి స్పష్టం చేశారు. విద్య, ఉపాధి, ఉద్యోగాలు, భద్రత వంటి రంగాల్లో మహిళలకు ఎలాంటి సౌకర్యాలు అవసరమో తెలుసుకుని, సమగ్ర నివేదిక రూపొందించాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో వచ్చిన సూచనలు, సలహాలు ఆధారంగా త్వరలో విస్తృత స్థాయి సదస్సును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆడపిల్లల ఆరోగ్యం, వంద శాతం విద్య సాధన, మహిళల ఆర్థిక స్వావలంబన, మాతత్వ సెలవులు ప్రయివేటు రంగంలోనూ అమలయ్యేలా చూడటం, తండ్రులూ పిల్లల పెంపకంలో భాగస్వామ్యం కావడం వంటి అంశాలపై కూడా సమావేశంలో చర్చించారు. పాఠశాలల్లో అమ్మాయిలను గౌరవించే సంస్కారాన్ని పెంపొందించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరాన్ని మంత్రి వివరించారు. మహిళలు "నా ఆరోగ్యం–నా బాధ్యత" అనే భావనతో ముందుకు రావాలనీ, వారికి తగిన ఆరోగ్య అవగాహన కల్పించే దిశలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నిపుణులతో సబ్ గ్రూప్‌లు ఏర్పాటు చేసి, ప్రత్యేక సమస్యలున్న ప్రాంతాల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, వాటి పరిష్కార మార్గాలను గుర్తించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ సమావేశం తెలంగాణలో మహిళా సాధికారతకు పునాది వేసే తొలి మెట్టుగా నిలిచిపోతుందని మంత్రి సీతక్క ఆశాభావం వ్యక్తం చేశారు. రేపటి తరం కోసం నేటి మేధోమదనం ఎంతో అవసరమని పేర్కొన్నారు. తెలంగాణను మహిళా సాధికారతలో ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ఈ సమావేశం కీలక పాత్ర పోషిస్తుందని ఆమె పేర్కొన్నారు. కాన్ఫరెన్స్‌లో మహిళలకు ఉపాధి అవకాశాలు, వివక్ష నిర్మూలన, లింగ సమానత్వం, మహిళల భద్రత, ఆరోగ్యం, పోషకాహారం వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. నిపుణుల అభిప్రాయాలు, సూచనలు, అనుభవాలను ప్రభుత్వం తెలుసుకుని భవిష్యత్ విధానాల్లో ప్రతిబింబింపజేయాలనే ఉద్దేశంతో రౌండ్ టేబుల్ నిర్వహించారు.

బుధవారం హైదరాబాద్‌లోని జీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి జడ్చర్ల నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌తో పాటు వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలకు ఆహ్వానించిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి.

కొనసాగిన ఎమ్మెల్యేల విచారణ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి–హైదరాబాద్

సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో బుధవారం ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ కొనసాగింది. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పర్యవేక్షణలో స్పీకర్ కోర్టుకు తెల్లం వెంకట్రావు, డాక్టర్ సంజయ్ బదులు వారి న్యాయవాదులు హాజరయ్యారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరినట్లుగా జరిగిన ప్రచారం నిజం కాదనీ, తమ న్యాయవాదుల ద్వారా వాదనలు వినిపించారు. ముఖ్యమంత్రిని నియోజకవర్గ అభివృద్ధి కోసమే కలిశారని ఈ సందర్భంగా వారు చెప్పారు. వాదనలు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరిగాయి. గురువారం పోచారం శ్రీనివాసరెడ్డి, అరికెపూడి గాంధీ తరపు న్యాయవాదులు వాదనలు స్పీకర్ కోర్టులో వినిపించనున్నారు.

సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేయాలి

- రైతు కమిషన్ చైర్మెన్ కోదండరెడ్డి

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేయాలనీ, ఏడు క్వింటాళ్ల నిబంధనను ఎత్తేయాలని రైతు కమిషన్ చైర్మెన్ కోదండరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పత్తి కొనుగోళ్ల బాధ్యత నుంచి కేంద్రం తప్పుకోవాలని నిటిఆయోగ్‌లో నిర్ణయించిందని విమర్శించారు. అందుకే పత్తి కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా ఏర్పాటు చేయించిందనీ, కపాస్ కిసాన్ యాప్ తీసుకురావడంతో పాటు ఎకరాకు ఏడు క్వింటాళ్లను కొంటామనే నిబంధనను తీసుకొచ్చిందని విమర్శించారు. యాప్ ద్వారా రైతులు బుక్ చేసుకోగలుగుతారా? అని ప్రశ్నించారు. మోడీ సర్కారు వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టడంలో భాగంగానే మార్కెట్ వ్యవస్థను ప్రయివేకరిస్తోందనీ, మూడు నల్లచట్టాలను దొడ్డిదారిన అమలు చేస్తున్నదని విమర్శించారు.

ఆర్టీసీ డ్రైవర్‌పై దాడికి మంత్రి పొన్నం ఖండన

- చర్యలు తీసుకోవాలని ఎస్పీకి ఆదేశం

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి–హైదరాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామం వద్ద ఆర్టీసీ డ్రైవర్‌పై జరిగిన దాడిని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు. విధుల్లో ఉన్న ఆర్టీసీ ఉద్యోగిపై ఉద్దేశ్యపూర్వకంగా దాడి చేయడం హేయమైన చర్య అని వ్యాఖ్యానించారు. వెంటనే రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీతో మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోన్‌లో మాట్లాడి సంఘటన గురించి మాట్లాడారు. ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎస్పీని ఆదేశించారు. ప్రజా రవాణా వ్యవస్థలో ప్రయాణికుల కోసం నిరంతరం శ్రమిస్తున్న ఆర్టీసీ సోదరులపై దాడి ఉపేక్షించేది లేదని మంత్రి హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకుంటామని ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. డ్రైవర్‌పై దాడిని ఆర్టీసీ కార్మిక సంఘాలు ఖండించాయి.

మెడికల్ రిప్రజెంటేటివ్స్ చలో ముంబయి విజయవంతం

- తెలంగాణ మెడికల్ సేల్స్, రిప్రజెంటేటివ్స్ యూనియన్ సంయుక్త ప్రధాన కార్యదర్శి ఎ.నాగేశ్వరరావు

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

ఫెడరేషన్ ఆఫ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా పిలుపుమేరకు బుధవారం వేలాదిమంది మెడికల్ రిప్రజెంటేటివ్స్ పాల్గొని చలో ముంబయి కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలంగాణ మెడికల్ సేల్స్, రిప్రజెంటేటివ్స్ యూనియన్ సంయుక్త ప్రధాన కార్యదర్శి ఎ. నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలనీ, ఎస్పీఈ యాక్టును పునరుద్ధరించాలనీ, సేల్స్ పేరుతో మెడికల్ రిప్రజెంటేటివ్స్‌ని వేధించడం ఆపాలని డిమాండ్ చేశారు. సేల్స్‌ను ప్రమోషన్ ఇండస్ట్రీగా గుర్తించాలనీ, గోప్యత పేరుతో మెడికల్ రిప్రజెంటేటివ్స్‌పై వేధింపులు ఆపాలని కోరారు. యాజమాన్యాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సత్వర చర్యలు తీసుకుని మెడికల్ రిప్రజెంటేటివ్స్ న్యాయమైన కోర్కెలను తీర్చాలని డిమాండ్ చేశారు.

మహిళా జర్నలిస్టులపై ట్రోలింగ్‌కు ఫెడరేషన్ ఖండన

- గట్టి చర్యలు తీసుకోవాలని సర్కారుకు విజ్ఞప్తి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి–హైదరాబాద్

తెలంగాణలో మహిళా జర్నలిస్టులపై జరుగుతున్న అసభ్యకర ట్రోలింగ్, బెదిరింపులు, ద్వేషపూరిత ప్రచారాలు, దాడులను అరికట్టాలని పలు జర్నలిస్టు సంఘాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కన్వీనర్ పి రాంచందర్, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, తెలంగాణ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్(టీబీజేఏ) రాష్ట్ర అధ్యక్షురాలు పి రాధిక, ప్రధానకార్యదర్శి జ్యోతిబసు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇండిపెండెంట్ జర్నలిస్ట్ తులసిచందుతో సహా అనేక మంది మహిళా జర్నలిస్టులు ట్రోలింగ్ బారిన పడ్డారని గుర్తు చేశారు. ఈ విషయమై రాష్ట్ర మహిళా కమిషన్ కూడా స్పందించాలని విజ్ఞప్తి చేశారు. మీడియాలో మహిళా జర్నలిస్టులు అనేక సవాళ్ల మధ్య పనిచేస్తున్నారని అభిప్రాయపడ్డారు. ట్రోలింగ్ అరికట్టడంతోపాటు రక్షణ కల్పించాలని సూచించారు.

బీఆర్ఎస్‌లో చేరిన పలువురు కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

టీపీసీసీ జాయింట్ సెక్రెటరీ మందగడ్డ వినోద్ కుమార్ బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో ఆయన గులాబీ కండువా కప్పుకున్నారు. శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన వినోద్ కుమార్‌తోపాటు కుర్రి రఘునాథ్‌రెడ్డి, ఎం శంకర్, రాములు, బ్రహ్మయ్య, దివ్యారెడ్డి, వై సునీత, జి రాజా కుమార్ బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు మాజీ కార్పొరేటర్ నవతారెడ్డి, వాలా హరీశ్, మల్లారెడ్డి, శ్రీకాంత్, మల్లేష్, సింగారెడ్డి, రవీందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

UNIMONI FINANCIAL SERVICES LIMITED
RO: N.G. 12 & 13 Ground Floor, North Block, Manipal Centre, Dickenson Road, Bangalore - 560 042. CIN No.U85110KA1995PLC018175

బహిరంగ ప్రకటన

తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం UNI MONI FINANCIAL SERVICES LIMITED ద్వారా **24.11.2025** ఉదయం 10.00 గంటలకు దిగువ ఇవ్వబడిన సంబంధిత కేంద్రాలలో నిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేస్తున్నాం. వేలం వేయబోయే బంగారు ఆభరణాలు బ కాయిలు చెల్లించడంలో విఫలమైన మా వివిధ కస్టమర్ల రుణఖాతాలకు చెందినవి., ఈ రుణ గ్ర హీతలకు మా వేలం నోటీసులు సక్రమంగా జారీ చేయబడ్డాయి. మా వివిధ కస్టమర్లు గడువు వ యిగిసిన ఋణం తిరిగి చెల్లించనందున వేలం వేయడం జరుగుతుంది. ఈ క్రింద వేలం వేయబ డే బంగారు ఆభరణం బ్రాంపేరుతో పేర్కొన్నాం.

Auction Centre Address & Loan Nos: HYDERABAD - LIBERTY (HYL - NO. 3-6-2-/1, Ground Floor, Grandpas Royal Mansion, Liberty Jn., HimayatNagar - 500029, Contact No: 9848162782) 2 1 9 9 4 0 1 , 2134846, HYDERABAD - VANASTHALIPURAM (VNM - Building No 5 - 5 -181/1 Panama Godown, Narayana Colleg Bldg, Vanasthalipuram - 500070, Contact No.9397090782) 2240967 .

(Reserves the right to alter the number of accounts to be auctioned &/ postpone / cancel the auction without any prior notice.)

UNIMONI FINANCIAL SERVICES LIMITED
RO: N.G. 12 & 13 Ground Floor, North Block, Manipal Centre, Dickenson Road, Bangalore - 560 042. CIN No.U85110KA1995PLC018175

బహిరంగ ప్రకటన

తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం UNI MONI FINANCIAL SERVICES LIMITED ద్వారా **24.11.2025** ఉదయం 10.00 గంటలకు దిగువ ఇవ్వబడిన సంబంధిత కేంద్రాలలో నిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేస్తున్నాం. వేలం వేయబోయే బంగారు ఆభరణాల బ కాయిలు చెల్లించడంలో విఫలమైన మా వివిధ కస్టమర్ల రుణఖాతాలకు చెందినవి., ఈ రుణ గ్ర హీతలకు మా వేలం నోటీసులు సక్రమంగా జారీ చేయబడ్డాయి. మా వివిధ కస్టమర్లు గడువు వ యిగిసిన ఋణం తిరిగి చెల్లించనందున వేలం వేయడం జరుగుతుంది. ఈ క్రింద వేలం వేయబ డే బంగారు ఆభరణం బ్రాంపేరుతో పేర్కొన్నాం.

Auction Centre Address & Loan Nos: SURYAPET (SPT - H No : 1 - 2 - 270 / 14, Mahatma Gandhi Road, Suryapet - 508213, Contact no : 7093055519) 2241140, 2167949, 2133569, 2136476, 2170293, 2197755, 2198590 .

(Reserves the right to alter the number of accounts to be auctioned &/ postpone / cancel the auction without any prior notice.)

తెలంగాణ ప్రభుత్వం
సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్
ఇ-ప్రొక్యూర్‌మెంట్/బహిరంగ టెండర్ పత్రికా నోటిఫికేషన్
ఆర్ఆర్‌జడ్- 03/2025-26

పలు రకాల మెటీరియల్ కొనుగోలు కొరకు టెండర్ స్పెసిఫికేషన్ నం.లు ఓటీ-09 నుండి 16/2025-26 ఆఫ్ సిఇ/ఓపి/ఆర్ఆర్‌జోన్ కొరకు బహిరంగ టెండర్ల కోసం అర్హులైన కాంట్రాక్టర్ల నుండి టెండర్లు ఆహ్వానించబడుతున్నాయి. సవివరమైన నోటిఫికేషన్, స్పెసిఫికేషన్ మరియు డిజిటల్ సర్టిఫికెట్‌కు సంబంధించిన మరిన్ని వివరాలు కొరకు www.tender.telangana.gov.inను సందర్శించగలరు.

సం/- ఛీఫ్ ఇంజనీర్
ఆపరేషన్, రంగారెడ్డి జోన్
బెపిపెచ్‌బి కాలనీ, హైదరాబాద్

DIPR R.O.No.10917-PP/CL/ADVT/1/2025-26, Dt:19.11.2025

గౌరవ తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి వారి సమక్షంలో
విద్యుత్ నియంత్రణ భవన్, జి.టి.ఎస్ కాలనీ, కళ్యాణ్‌నగర్, హైదరాబాద్ -500 045

దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టిజిఎస్‌పిడిసిఎల్) | **ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టిజిఎన్‌పిడిసిఎల్)**

బహిరంగ ప్రకటన

2025-26 ఆర్థిక సంవత్సరానికి రిటైల్ సరఫరా టారిఫ్ ఆర్డర్‌లో ఆమోదించబడిన TOD టారిఫ్‌లకు సవరణలు

1. ఆర్థిక సంవత్సరం 2025-26 నాటి టారిఫ్ ఆర్డర్‌లో ఆమోదించబడిన ToD టారిఫ్‌లకు సవరణలను కోరుతూ దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (TGSPDCL) (I.A. No.24 of 2025) మరియు ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (TGNPDCL) (I.A. No.25 of 2025) లు OP No.21 & 22 of 2025 లలో దాఖలు చేసిన పిటిషన్ల ప్రకారం, ప్రజా సంప్రదింపుల ప్రక్రియ తర్వాత, తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్ తేది 15.11.2025 న ToD టారిఫ్‌ల సవరణలపై ఉత్తర్వులు జారీ చేసింది.
2. సవరించిన ToD టారిఫ్‌లు 01.12.2025 నుండి అమల్లోకి వస్తాయి మరియు కమిషన్ సవరించనంతవరకు 31.03.2026 వరకు అమలులో ఉంటాయి.

సం/-
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్
టిజిఎస్‌పిడిసిఎల్
స్థలం: హైదరాబాద్
తేది: 20.11.2025

సం/-
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్
టిజిఎన్‌పిడిసిఎల్
స్థలం: హనుమకొండ
తేది: 20.11.2025

షెడ్యూల్

01.12.2025 నుండి 31.03.2026 వరకు రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు టైమ్ స్లాట్ కోసం టైమ్ ఆఫ్ డే (ToD) టారిఫ్‌ల సవరణలను కమిషన్ ఆమోదించింది మరియు 29.04.2025 నాటి మిగిలిన ఆర్డర్‌లో ఎటువంటి మార్పు లేదు.

వర్తించే కేటగిరీలు:
(i) HT-I (A) : పరిశ్రమలు (సాధారణ) (ii) HT-I (A): కోళ్ళ ఫారాలు
(iii) HT-II (A): ఇతరులు (iv) HT-II (B): మతపరమైన ప్రదేశాలు
(v) HT-III : విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లు మరియు బస్ స్టేషన్లు (vi) HT-IX: EV ఛార్జింగ్ స్టేషన్లు

పట్టిక: **అమోదించబడిన టైమ్ ఆఫ్ డే (ToD) ఛార్జీలు**

వివరణ	సమయం	2025-26 ఆర్థిక సంవత్సరానికి రిటైల్ సరఫరా ఎనర్జీ ఛార్జీలపై ToD టారిఫ్ 01.04.2025 నుండి 30.11.2025 వరకు	2025-26 ఆర్థిక సంవత్సరానికి రిటైల్ సరఫరా ఎనర్జీ ఛార్జీలపై ToD టారిఫ్ 01.12.2025 నుండి 31.03.2026 వరకు
టైమ్ ఆఫ్ డే (ToD) టారిఫ్	ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు మరియు సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు	ప్లస్ రూ.1.00/యూనిట్	ప్లస్ రూ.1.00/యూనిట్
టైమ్ ఆఫ్ డే (ToD) టారిఫ్	రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు	లెస్ రూ. 1.50/ యూనిట్	లెస్ రూ. 0.00/ యూనిట్

గమనిక: రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు ఉన్న సమయ స్లాట్‌కు టైమ్ ఆఫ్ డే (ToD) టారిఫ్ వర్తించే సంబంధిత కేటగిరీల నిబంధనలు మరియు షరతుల ప్రకారం యూనిట్‌కు రూ.0.00 గా ఉంటుంది.
DIPR Ro No.10947-PP/CL/ADVT/1/2025-26, Dt. 19.11.2025

LOTUS CHOCOLATE COMPANY LIMITED
Regd. Office: 8-2-596, 1st Floor, 1B, Sumedha Estates, Avenue - 4, Puzzolana Towers, Street No.1, Road. No. 10, Banjara Hills, Hyderabad, Telangana-500 034. **Tel**: 91 40 4020 2124; **Email**: investors@lotuschocolate.com; **Website:** www.lotuschocolate.com; **CIN**: L15200TG1988PLC009111

ప్రకటన

సెబీ సర్కులర్ SEBI/HO/MIRSD/DOS3/CIR/P/2018/139 తేది 6 నవంబర్, 2018నకు అనుగుణంగా ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించిన విధంగా సెక్యూరిటీ హోల్డర్(లు) యొక్క పేరు(లు)లలో కలిగి ఉన్న ఈ దిగువ తెల్పిన సెక్యూరిటీలు, అతని పేరున బదలాయించుటకు ట్రాన్స్‌ఫరీ(లు) / క్లయిందారు(లు) నుండి కంపెనీ అభ్యర్థన (లు) స్వీకరించినది.

క్ర సం .	ట్రాన్స్‌ఫరీ(లు)/ క్లయిందారు(లు) యొక్క పేరు మరియు చిరునామా	ఫోలియో నెం.	రిజిష్టర్డ్ షేర్‌హోల్డర్(ల) యొక్క పేరు మరియు చిరునామా	ఈక్విటీ షేరు యొక్క ముఖ విలువ	సర్టిఫికెట్ నెం.లు	వాటాల సంఖ్య	డిస్టింక్టివ్ నెం.లు	
							నుండి	వరకు
1	రాజేంద్ర ప్రసాద్ మహిపాల్ సి-1/1183, వసంత్ కుంజ్ సౌత్ వెస్ట్ ఢిల్లీ ఢిల్లీ -110070	LCC036990	షెల్ ప్యాకేజింగ్ ప్రైవేట్ లిమిటెడ్ బి-29; శాంతి శిఖర రాజ్‌భనవ్ రోడ్డు సోమాజిగూడ హైదరాబాద్-500482	10	44550	100	9988986	9989085
2	రాజేంద్ర ప్రసాద్ మహిపాల్ సి-1/1183, వసంత్ కుంజ్ సౌత్ వెస్ట్ ఢిల్లీ ఢిల్లీ -110070	LCC036990	షెల్ ప్యాకేజింగ్ ప్రైవేట్ లిమిటెడ్ బి-29; శాంతి శిఖర రాజ్‌భనవ్ రోడ్డు సోమాజిగూడ హైదరాబాద్-500482	10	44551	100	9989086	9989185
3	రాజేంద్ర ప్రసాద్ మహిపాల్ సి-1/1183, వసంత్ కుంజ్ సౌత్ వెస్ట్ ఢిల్లీ ఢిల్లీ -110070	LCC036990	షెల్ ప్యాకేజింగ్ ప్రైవేట్ లిమిటెడ్ బి-29; శాంతి శిఖర రాజ్‌భనవ్ రోడ్డు సోమాజిగూడ హైదరాబాద్-500482	10	44553	100	9989286	9989385

ఈ సెక్యూరిటీలను ట్రాన్స్‌ఫరీ(లు) / క్లయిందారు (ల)చే కొనుగోలు చేయబడినవని క్లయిం చేయబడినది.
ఇందుకు సంబంధించి ఏవైన అభ్యంతరాలు కలిగి ఉన్న ఎవరైన వ్యక్తి (లు) ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 30 రోజుల లోపు కంపెనీ యొక్క రిజిస్ట్రార్ మరియు ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ అనగా **"కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్"** సెలినియం టవర్ బి, ప్లాట్ నెం. 31-32, గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రాంగూడ, హైదరాబాద్-500032 తో వారి అభ్యంతరాలను సమర్పించవలెను లేని యెడల పైన తెల్పిన వాటాల బదలాయింపునకు కంపెనీ చర్యలు తీసుకుంటుంది.

For Lotus Chocolate Company Limited

Place: Hyderabad
Date: November 19, 2025

Sd/-
Utsav Saini
Company Secretary & Compliance Officer

UNIMONI FINANCIAL SERVICES LIMITED
RO: N.G. 12 & 13 Ground Floor, North Block, Manipal Centre, Dickenson Road, Bangalore - 560 042. CIN No.U85110KA1995PLC018175

బహిరంగ ప్రకటన

తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం UNI MONI FINANCIAL SERVICES LIMITED ద్వారా **24.11.2025** ఉదయం 10.00 గంటలకు దిగువ ఇవ్వబడిన సంబంధిత కేంద్రాలలో నిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేస్తున్నాం. వేలం వేయబోయే బంగారు ఆభరణాల బ కాయిలు చెల్లించడంలో విఫలమైన మా వివిధ కస్టమర్ల రుణఖాతాలకు చెందినవి., ఈ రుణ గ్ర హీతలకు మా వేలం నోటీసులు సక్రమంగా జారీ చేయబడ్డాయి. మా వివిధ కస్టమర్లు గడువు వ యిగిసిన ఋణం తిరిగి చెల్లించనందున వేలం వేయడం జరుగుతుంది. ఈ క్రింద వేలం వేయబ డే బంగారు ఆభరణం బ్రాంపేరుతో పేర్కొన్నాం.

Auction Centre Address & Loan Nos: WARANGAL - MANDI BAZAR (WMB - Ground Floor# 9-8-84, Opp Syndicate Bank JPN Road, Mandi Bazar ,Warangal -506002, Contact no : 9949088312) 2201199. WARANGAL (WAR - No.1 - 8 - 6 - 10 / 81, Ground Floor, Mayuri Complex, Main Road, Hanamkonda, Warangal -506001, Contact no : 9849744903) 22195672, 2195681, 2194025, 2207496, 2202711.

(Reserves the right to alter the number of accounts to be auctioned &/ postpone / cancel the auction without any prior notice.)

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ICICI Bank | **బ్రాంచ్ ఆఫీసు:** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మసనహల్లి హొసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు-560068.

ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.
రుణగ్రహీత పొందిన బకాయి మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవగిన సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.

క్ర. సం.	రుణగ్రహీత/సహ రుణగ్రహీత పేరు/రుణ ఖాతా నం.	ఆస్తి వివరణ/ లాంఛనప్రాయ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	మట్ల స్వాతి/ వివేకనంద్ మట్ల LBHYD00004712207	అదంతా సర్వే నెం.802, 806 మరియు 807లోని ఓపెన్ ప్లాట్ బేరింగ్ నెం.86, 87, 88, 89 మరియు 90లలో నిర్మించబడిన మొదటి అంతస్తులోని "శ్రీ సాయి శ్రావణి నిలయం" అని పిలువబడే రెసిడెన్షియల్ ఫ్లాట్ బేరింగ్